విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 26, డిసెంబర్ 2023

జగన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-వెలుగోడు: జగన్ ప్రభుత్వం లోనిత్యావసర ధరలు, ఇసుక, మద్యం విపరీతంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2024ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. వెలుగోడులోని సి.పి.నగర్‌లో చంద్రబాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ హామీ పత్రాలు ఇంటింటికి పంచుతూ టీడీపీని గెలిపించాలని ప్రచారంనిర్వహించారు. ఈసందర్భంగా సి.పి.నగర్‌కు చెందిన 30 మంది యువకులు లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి బుడ్డా రాజశేఖరరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ కృష్ణుడు, మాజీ సర్పంచ్ కలాం, నాయకులు అబ్దుల్‌రజాక్, తదితరులు పాల్గొన్నారు.

అహెూబిలేసుడి సన్నిధిలో..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహెూబిలం శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని మద్రాస్ హైకోర్టు జడ్జి కార్తికేయన్ సకుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన రాకతో అహెూబిల దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువురిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారి లను దర్శించుకున్నారు. అనంతరం అహెూబిల ఆలయ విశిష్టతను గురించి ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ వారిని వివరించారు. అనంతరం అహెూబిల మఠంలో వెలసిన మాలోల నరసింహస్వామి వారి ప్రదోష ఆరాధనలో పాల్గొని పీఠాధిపతి వారి చేత మంత్రాక్షతలను పొందారు. ఈ కార్యక్రమంలో మఠం ప్రతినిధి సంపత్, ఓఎస్డి శివప్రసాద్ తదితరులున్నారు.

శిల్పా కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం..!

విశాలాంధ్ర - నంద్యాల : శిల్పా కుటుంబ పాలనకు చరమగీతం పాడుదామని నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఫరూక్ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం 24వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వార్డుకు విచ్చేసిన టిడిపి నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అలమూరు సాయిరాం రాయల్ వర్గానికి చెందిన 100 మందికి ఫరూక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ జగన్ రెడ్డి, శిల్పా రవి కక్షపూరిత రాజకీయాలను, అక్రమాలను, అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ టిడిపి గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే శిల్పా రవి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 20ఏళ్ళు నంద్యాల ప్రజలు అవకాశం ఇస్తే నంద్యాలకు ఏమి చేశారో నిరూపించాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేదుర్ల రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, ప్రముఖ న్యాయవాది తులసిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల సుబ్బారాయుడు, మిద్దె హుస్సేనీ, టీడీపీ నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, దస్తగిరి, సలాం తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలు తస్మాత్ జాగ్రత్త

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవె కుంట్ల చుట్టుప్రక్కల గల మండలాల్లో వారం రోజులుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మరులు,కరెంట్ మోటార్స్ దొంగతనాలు జరిగినట్లు సమాచారం. మండల రైతులకు తెలిపారు.ఎవరి పొలాల్లో అయితే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అమర్చబడి ఉన్నదో సదరు రైతులు కొద్దిరోజులు ఆట్రాన్స్ఫార్మర్ పట్ల తగిన నిఘా ఉంచాలి. అవసరమైతే కొన్నిరోజులు కాపలా ఉండండి. వీలైతే గ్రామం తరుపున కాపాలదారులను ఏర్పాటు చేసుకొని, పొలాలలో రాత్రంతా తిరిగేటట్లు చూసుకోండి. ఎవరైనా అను మానితులు రాత్రివేళల్లో పొలాల్లో గాని అను మానస్పదంగా కనిపించినట్లయితే 91211 01174 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు.

కొలిమిగుండ్ల : విద్యుత్ ట్రాన్స్ఫార్ల చోరీలపై రైతులు, నాపరాతి గనుల యజమానులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త వహించాలని ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాట్లాడుతూ కొలిమిగుండ్ల సరిహద్దు ప్రాంతంగా ఉన్న తాడపత్రి చుట్టుపక్కల మండలాలలో కొన్ని రోజులుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురవుతున్నట్లుగా సమాచారమని అన్నారు. ఎవరి గనులలో,పొలాలలో ట్రాన్స్ఫర్లు ఉంటాయో వారు తగిన నిఘా ఉంచాలని అవసరమైతే కావలా ఉండాలని కోరారు. నాపరాతి గనులు, ఫ్యాక్టరీలు,పొలాలవద్ద రాత్రి సమయాలలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్న, కనిపిస్తున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసుల నిఘా కూడా పెంచామని తెలిపారు.

మల్లన్న సేవలో మంత్రి అప్పలరాజు



విశాలాంధ్ర -శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు సోమవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుని సేవించుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ కార్య నిర్వహణ అధికారి డి.పెద్దిరాజు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆశీర్వచనం మండపంలో మంత్రిని ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.

చౌడేశ్వరి అమ్మవారికి లాకర్ విరాళం

విశాలాంధ్ర -బనగానపల్లె : మండల పరిధిలోని నందవరంలో వెలిసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారికి బెంగళూరు వాస్తవ్యులు బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య, లక్ష్మీదేవి ఆలయానికి 6 అడుగులు సేఫ్టీ లాకర్ విలువ రూ.1.30 లక్షలు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామానుజన్ కి అందించారు.ఈ సందర్భంగా దాతలకు కుంకుమార్చన తీర్థప్రసాదాలు అందజేశారు.

పెద్ద మదరస జల్సాలో ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్: పట్టణంలోని పురాతన చరిత్ర కలిగిన పెద్ద మదరస, మదిన- తుల్ -ఉలూమ్ లో జల్సా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణ రెడ్డి హాజరైయారు. మద్రాసలో నూతనంగా నిర్మించిన నాలుగు రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిమాట్లాడుతూ పిల్లలకు ఆధ్యాత్మిక విద్యతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించడం కోసం వారికి క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ పక్కనే ఉన్న స్థలంలో గ్రౌండ్ లాంటిది ఏర్పాటు చేయాలని మద్రాస నిర్వాహకులకు సూచించారు. ఇందుకు కావాల్సిన సహాయ సహకారాలు ఏమైనా కావాలంటే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.కార్యక్రమంలో మదరసా సదర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ.రషీద్, ఆత్మకూరు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్ మీర్, పట్టణ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ శివపురం నూర్ మొహమ్మద్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు సుల్తాన్, మీర్ యునుస్, రహిమాన్, బి.భాష, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజాద్ అలీ, అల్లిసా, రహంతుల్లా, మౌలానా, మూర్తుజా, మౌలానాలు, పట్టణ, మండల ముస్లిం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే పేదల జీవితాలకు భరోసా

విశాలాంధ్ర -బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే నిరుపేదల జీవితాలకు భరోసా లభిస్తుందని బీసి ఇందిరమ్మ పేర్కొన్నారు. స్థానిక బోయపేట కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ కుగ్యారెంటీ కార్యక్రమం బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలినికి చేరుకోగానే వార్డు మెంబర్ అల్తాఫ్, అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటింటికి తిరిగి ప్రజలకు టీడీపీ పథకాలు,సూపర్ సిక్స్ పథకాల అవగాహన కల్పించడం జరిగింది. 2024 ఎన్నికల్లో టీడీపీ కి ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు చంద్రబాబును సీఎం గా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు.



మృతికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని పెద్ద పీర్ల సావిడి కాలనీకి చెందిన కార్పెంటర్ సదాక్ చెళ్ళెలు బసిరున్నిసా (34) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందినందున విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారి నివాసం చేరుకొని వారి భౌతికానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలం, వార్డుసభ్యులు అత్తర్ కలాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ భవన్‌ను ఏర్పాటు చేయాలి



విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : సామాజిక, రాజకీయ, ఆర్థికంగా,విద్య పరంగా తరతరాలుగా వెనుకబడిన గిరిజనుల అభివృద్ధి కోసం ఆత్మకూరులో గిరిజన సంక్షేమ భవన్‌కు ప్రభుత్వం స్థలం కేటాయించి, నిర్మాణమునకు సహకరించాలని,గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ అధికారులను మరియు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ఆత్మకూరులోని అంబేద్కర్‌భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జవహర్‌నాయక్ మాట్లాడుతూ అన్నిరంగాలలో గిరిజనులు వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన గిరిజనుల తల రాతలు ఏమాత్రం మారటంలేదన్నారు.శ్రీశైలం,నందికొట్కూరు నియోజకవర్గాలలో గిరిజనులు అధికశాతం ఉన్నారని, అందుకు అనుగుణంగా గిరిజన సంక్షేమభవన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

ఆరాధన మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన..

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్ల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో శ్రీ కాశిరెడ్డి నాయన స్వామి 28వ ఆరాధన మహెూత్సవ కార్యక్రమానికి శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గసతీమణి కాటసాని జయమ్మ హాజంయ్యారు.కలుగొట్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులకు గ్రామస్తుల పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రామచంద్రారెడ్డి స్వామిగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

పదవుల కోసం కాదు.. ప్రజల కోసమే
నాన్న ఆశయం కుటుంబం గౌరవమే ముఖ్యం

విశాలాంధ్ర -అవుకు: చల్లా కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైసిపి ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం చల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా అమ్మను, మా చెల్లెల్లను, వారి పిల్లలను టార్గెట్ చేస్తూ సత్య ఆరోపణలు చేయడం మంచిది కాదు అని అన్నారు. మా అమ్మ ఎంతో పవిత్రంగా భావించి, పూజ చేసుకునే మా నాన్న చిత్రపటాన్ని తీసుకుని మా అమ్మను మానసిక క్షోభకు గురిచేసిందని అన్నారు. శనివారం రోజు జరిగిన సంఘటనలో మా అమ్మకి గాయాలు కాలేదు కానీ జరిగిన పరిస్థితులలో హార్ట్ స్ట్రోక్ రావడం వలన అవుకు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం, నంద్యాలలో వైద్యం అనంతరం హైదరాబాదులోని సన్ షైన్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని అన్నారు. ఆస్తుల విషయంలో అందరికీ సమాన వాటాలు రావాలని మేము కోర్టులో పోరాటం చేస్తున్నామని అందులో మేము విజయవంతం అవుతున్నామని ఇది జీర్ణించుకోలేకని ఈ ఆరోపణలు కుటుంబ సభ్యులను కించపరచడం చేస్తున్నారని అన్నారు. బంధంతో వచ్చిన వారి కంటే రక్తసంబంధం ఉన్న నాకే బాధ్యత ఎక్కువగా ఉందని కుటుంబ గౌరవం కోసం ఎంతవరకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఇన్ని రోజులు అన్నింటిని చూస్తూ భరించానని ఇకనుంచి చూస్తూ ఊరుకునేది లేదు అని మాటకు మాట సమాధానం చెబుతామని అన్నారు. వాళ్లు రాళ్లు వేస్తే ఇన్ని రోజులు మేము పూలు వేశామని ఇకపై మేము కూడా రాళ్లు వేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈరోజు నా తల్లి హైదరాబాదులోని ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య ఉందని ఇలాంటి పరిస్థితికి కారణం ఎవరు అని అన్ని విషయాలు ప్రజలకు తెలుసు అని అన్నారు. ఆరోగ్య పరీక్షలకు కూడా సహకరించడం లేదని వైద్యులు వైద్యం అందిస్తున్నారు అని ఆ ఆసుపత్రి మాది కాదు అని కావాలంటే వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు.70 సంవత్సరాల నా తల్లిని దుర్భాషలాడితే సహించేది లేదని వాళ్ళు ఒక వేలు చూపిస్తే నేను రెండు వేళ్ళు చూపిస్తానని అన్నారు. పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన నా చెల్లెలపై వారి పిల్లలపై అసత్య ఆరోపణలు చేస్తూ రోడ్డుకి ఏర్పడం మంచిది కాదని అన్నారు. ప్రతిసారి తనే దాడి చేసి మేము దాడి చేసినట్లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసుకుంటూ సానుభూతి పొందాలనుకోవడం పొరపాటు అని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని అన్ని విషయాలు తెలుసు అని అన్నారు. నా చివరి క్షణం వరకు ప్రజలతోనే ఉంటాను ప్రజల కోసమే ఉంటాను అని అన్నారు. కుటుంబ సభ్యుల మద్దతు ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంతవరకు పోరాటం చేస్తూనే ఉంటానని అన్నారు. ఇరు వర్గాల మధ్య సయోధ్యకు అధిష్టానం చర్యలు తీసుకోలేదా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా అధిష్టానం, పెద్దలు, శ్రేయోభిలాషులు నేటికీ ప్రయత్నం చేస్తూనే ఉన్నారని దీనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,అధిష్టానం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. వైసిపి పార్టీని వీడియో ప్రసక్తి లేదు అని ఎప్పటికీ వైసీపీ పార్టీలోనే ఉంటామని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా త్వరలోనే కుటుంబ సభ్యులతో కలిసి నియోజకవర్గంలోని చల్లా అభిమానులను, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుసుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

కొలిమిగుండ్లలో దీక్షకు మద్దతు తెలుపుతున్న దృశ్యం

విశాలాంధ్ర - నెట్ వర్క్ :అంగన్వాడి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ, ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఎం నాయకుడు గుత్తి నరసింహుడుతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చాగలమర్రి మండల పరిధిలోని కలగొట్లపల్లె సమీపంలోని వక్కిలేరులో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌తో కలిసి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తూ జండా చేతపట్టి వినూత్న రీతిలో జల దీక్షతో నిరసన తెలిపారు.శిరివెళ్ల మండలంలో అంగన్వాడీలు సాష్టాంగ నమస్కారాలు చేస్తూ నిరసన తెలిపారు. కొలిమిగుండ్ల అంగన్వాడీల దీక్షలకు ప్రజా సంఘాల నాయకులు తరలివచ్చి సంపూర్ణ మద్దతు తెలిపారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు- బండి జయరాజు



విశాలాంధ్ర- నందికొట్కూరు: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని నియోజకవర్గ టిడిపి నాయకులు బండి జయరాజు అన్నారు.
సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి జయరాజు టిడిపి కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రజా వేదికలో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హేమ సుందర్ రాజు, ఐ టీ డి పి మండల ప్రెసిడెంట్ నాగరాజు, రవి చౌదరి, బలిజ వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, తిక్క స్వామి, నరసింహ, తెలుగుదేశం కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరామ అక్షింతలు పంపిణీ



విశాలాంధ్ర-బనగానపల్లె : అయోధ్య శ్రీరామ అక్షింతలు పంపిణీ చేసిన రామసేవకులు. పట్టణం శివారులోని చింతమాను మఠం వద్ద అయోధ్య నుండి వచ్చిన పవిత్ర శ్రీరాముని అక్షితులను 30 గ్రామాల రామసేవకులకు విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి ఓబుల్ రెడ్డి, సమరత సేవ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, దర్శి కిషోర్, కమ్మయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి గ్రామాలకు పవిత్ర శ్రీరాములు వారి అక్షితలు చేరగానే స్వాగత ఏర్పాట్లు చేసుకోవాలని జనవరి 1 నుండి 10వ తేదీ వరకు పవిత్ర అక్షతులను శ్రీరాముని చిత్రపటములను ఆహ్వాన పత్రికలను ప్రతి హిందూ కుటుంబానికి అందజేయాలని కోరారు.కార్యక్రమంలో వివిధ హిందూ సంస్థలప్రతినిధులు మల్లారెడ్డి, శంకర్ రెడ్డి, వీరయ్య, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు 70 మంది పాల్గొన్నారు.

వెలుగోడు బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-వెలుగోడు : ప్రమాదంలో గాయపడిన వెలుగోడు యువకులకు సోమవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల బండిఆత్మకూరు మండలం పార్నపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో వెలుగోడుకు చెందిన ఇద్దరు యువకులు సయ్యద్ అక్రమ్, వసీం ఇద్దరు యువకులు గాయపడ్డారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చొరవతో కాంట్రాక్టర్ తో మాట్లాడి వసీంకి రూ.60 వేలు, అక్రమకు రూ.50 వేలు ఇప్పించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

చర్చి ప్రతిష్ట మహెూత్సవానికి..

ఆత్మకూరు రూరల్ :ఈనెల 26,27, 28వ తేదీల్లో కురుకుందలో జరగబోయే సెవెంత్ డే ఎడ్వాంటిస్ట్ పురాతన చర్చి ప్రతిష్ట మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని ఎమ్మెల్యే శిల్పాకు ఆహ్వానం అందించిన కురుకుంద గ్రామ చర్చి ప్రతినిధులు, గ్రామ యువకులు ఈ సందర్భంగాఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తన వంతుగా చర్చి ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి రూ.50వేలు అందించారు.

లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు నంద్యాలకే గర్వకారణం- ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర - నంద్యాల : లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు రావడం నంద్యాలకే గర్వకారణమని ఎమ్మెల్యే శిల్పా పేర్కొన్నారు. గత నెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో నంద్యాల వాసులకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు, బెస్ట్ టీచర్ అవార్డు రావడం ఎంతో గర్వకారణమన్నారు.రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, నంద్యాల వారి ఆధ్వర్యంలో షేక్ హాఫిజుర్ రెహమాన్ నియాజికు ఉర్దూ కవిత్వంలో, ఎంవి. జమాన్ కు ఉర్దూ భాషాభివృద్ధి కార్యక్రమాలలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్, ఉర్దూ బెస్ట్ టీచర్ అవార్డు వచ్చిన సందర్భంగా ముసాయిరా, అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ ఉర్దూ భాష ఎంతో మధురమైనదని, ఈ భాషకు చెందినవారు ఎక్కువ మంది ఉన్నారని, మన ప్రభుత్వము కూడా ఉర్దూ భాష, ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం ఎంతో అభివృద్ధి చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మాట్లాడుతూ నంద్యాలలో ఉర్దూ జూనియర్ కళాశాల, హాస్టల్ వసతి కోసం ఆరు బిల్డింగులు శాంక్షన్ కావడం, దానికి కావలసిన నిధులు కూడా రావడం ఎంతో హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలాముల్లా ప్రముఖ న్యాయవాది నూర్ అహ్మద్ మదని, కౌన్సిలర్లు, ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఉర్దూ కవి సమ్మేళనంలో కడప, రాయచోటి, విజయవాడ కర్నూలు తదిత ప్రాంతాల నుంచి ఉర్దూ భాషా కవులు పాల్గొని ముషాయిరాతో అలరించారు.

ఆలయాభివృద్ధికి విరాళం



విశాలాంధ్ర-బనగానపల్లె: మండలం పరిధిలోని టంగుటూరులో వెలిసిన పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు కడప జిల్లా జమ్మలమడుగు పట్టణానికి చెందిన డాక్టర్ టంగుటూరు రాజశేఖరరెడ్డి, డా.స్రవంతి దంపతులు, కుమారుడు చిరంజీవి షణ్ముశ్రీ రుద్రాన్ష్ రెడ్డి రూ.1,00,016ల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.

సీఎం జగన్ మైనార్టీలకిచ్చిన హామీలు నెరవేర్చాలి



విశాలాంధ్ర-నంద్యాల : సీఎం వైఎస్ జగన్ మైనార్టీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నాయకులు మౌలానా అబ్దుల్ సలాం డిమాండ్ చేసారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఇచ్చిన హామీలు ఏఒక్కటి కూడా పూర్తి కాలేదని, కరెంటు చార్జీలు, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు, అలాగే దుల్హన్ పథకం, వక్ఫ్ బోర్డు స్థలాలకు రీ సర్వే, మైనారిటీ బ్యాంక్ అలాగే ఎన్నో పథకాలు ఇంకా పూర్తి కాలేదని ఆరోపించారు. ఈ పథకాలు పూర్తిచేసి అప్పుడు ఎన్నికల్లో నిలబడాలని హితవు పలికారు. ఈసమావేశంలో ఏపీ ఇండియన్ యూనియన్ ముస్లింలిగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలానా రఫీ ఉద్దీన్, ఉమ్మడి కర్నూలు జిల్లా ఇ న్చార్జ్ మౌలానా అబ్దుల్‌సలాం, వైఎస్ ప్రెసిడెంట్ అర్షద్, యూత్ ప్రెసిడెంట్ హారన్ రషీద్, నంద్యాల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ ట్యాంకర్ లారీ రహదారిపై బోల్తా- స్తంభించిన రవాణా

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: మండలంలోని కనకాద్రిపల్లి గ్రామ సమీపంలో 544డి జాతీయ రహదారిపైఅడ్డంగా సిమెంట్ ట్యాంక్ లారీ సోమవారం రాత్రి బోల్తా పడింది. దీంతో శ్యామల చెట్ల వద్ద ఎగువ మలుపు రహదారిపై లారీ అడ్డంగా పడడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. సిమెంట్ లోడుతో టాంకర్‌లారీ తాడపత్రి వైపు వెళుతుండగా మలుపు ఎగువ ముందుకు వెళ్లలేక రివర్స్ రావడంతో పల్టీ కొట్టింది. దీంతో తాడపత్రి, బనగానపల్లి, జమ్మలమడుగు వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కొన్ని ప్రైవేటు వాహనాలు చింతలాయిపల్లి మీదుగా రాకపోకలు సాగించాయి.

84వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు: కీర్తిశేషులు మిరియాల వెంకటరావు 84వ జయంతి వేడుకలను అవుకులో సోమవారం నిర్వహించారు. శ్రీ కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం కార్యాలయంలో బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల రామన్న, ఉపాధ్యక్షుడు ఆల్వా కృష్ణమూర్తి వెంకటరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారుడు, ప్రముఖ సినీనటుడు, సోషలిస్ట్ పార్టీ నాయకుడు అయిన మిరియాల వెంకటరావు రాజమండ్రిలో రిక్షా కార్మికులకు ఎంతోమందికి సొంత రిక్షాలు చేకూర్చిన దయార్థ హృదయుడన్నారు. బలిజ సంఘాల ఏర్పాటుకు ఈయన పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేటూరి రమణ, జక్కా మధు, శనగల వెంకటేశ్వర్లు, జానపాటి ప్రసాద్, గుర్రాల రామాంజనేయులు, కళాధర్, కోన మురళి, పోతుల శివ, దారి రమణ, కోనేటి శ్రీనివాసులు, జయ నాగేంద్ర, బుగ్గ నాగార్జున, కోనేటి రామయ్య ,మరియు బలిజ సంఘం బంధుమిత్రులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ మృతి - నివాళి అర్పించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీలో 6వ వార్డు మెంబర్ తాళ్లూరి బాబు (46) అను వ్యక్తి సోమవారం అనా రోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ బాధిత కుటుంబాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. యర్రగుంట్ల టీడీపీ యువ నాయకుడు సత్తార్ లక్ష్మిరెడ్డి మృతి చెందిన బాబు కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరుపురాని అనుభూతి అ'పూర్వ' విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర - నంద్యాల : మరుపురాని అనుభూతి అ'పూర్వ' విద్యార్థుల కలయిక అని శ్రీ రామకృష్ణ విద్యాలయ రిటైర్ ఉపాధ్యాయులన్నారు. నంద్యాలలోని రాజారెడ్డి కన్వెన్షన్ హాల్లో సోమవారం 1988-1989 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన మిత్రులు పాల్గొన్నారు. గత 34 ఏళ్ల నుంచి ఇప్పుడు ఏకకాలంలో ఒకే వేదిక పైకి చేరడం ఎంతో ఆనందంగా ఉందని, ఒకరిని ఒకరు పలకరించుకుంటూ ఆప్యాయంగా మాట్లాడుతూ గత స్మృతులను స్మరించుకుంటూఅందరూ కబుర్లుచెప్పుకుంటూ, క్షేమ సమాచారాలు అడుగుతూ ఆత్మీయ ఆలింగనం, పలకరింపులు చేసుకుంటూ, ఇలాంటి స్నేహ బంధం కలకాలం నిలవాలని అభిప్రాయపడ్డారు. అనంతరం పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు నరసింహారావు, శ్రీరాములు, సుబ్బారెడ్డి, మల్లికార్జున రావు, శేఖర్ బాలగంగాధర్, రామ్మూర్తి లను ఘనంగా సత్కరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండి- ఎన్నికల్లో ఆపార్టీలకు బుద్ధి చెప్పండి



విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో మంచి నాయకున్ని ఎన్నుకోవాలని, దొంగ పనులు చేసే వాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలని తాలూకా బీజేపీ బాధ్యులు భూమా కిషోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు రోజులుగా వైసీపీ, టీడీపీ నాయకులు విమర్శలు చేసుకుంటూ తిరుగుతున్నారని ఆయన విమర్శించారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన రెహమాన్ అనే వ్యక్తి దగ్గర డబ్బులు లాక్కున్నారని, లాక్కున్న వారిపై చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఎమ్మెల్యే చోద్యం చూసుకుంటూ కూర్చున్నారని ఆయన ఆరోపించారు. అధికారం మీ చేతిలో పెట్టుకొని దౌర్జన్యాలు చేస్తుంటే నీవు ఏం చేస్తున్నావని ఆయన ప్రశ్నించారు. మైనార్టీ సోదరునికి అన్యాయం జరిగి ఉంటే రెండు పార్టీలలోని మైనార్టీ నాయకులు ఏంచేస్తున్నారని భూమా కిషోర్‌రెడ్డి ప్రశ్నించారు. వారి కుటుంబాన్ని పరామర్శిం చారా అన్నారు. లేఅవుట్లు మారుస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తే కోర్టుకు వెళ్ళమని చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఇరు పార్టీల వాళ్ల కరపత్రాలు పట్టుకొని ఇంటింటికి తిరుగుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 26, డిసెంబర్ 2023

అంగన్వాడి వర్కర్ల వినూత్న నిరసన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ అంగన్వాడి కార్యకర్తలు వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు.శ్రీకృష్ణదేవరాయలు ధర్నా చౌక్ వద్ద సోమవారం 14 వ రోజు సమ్మె కొనసాగించారు.వైఎస్ జగన్ అంగన్వాడీల వైపు చూడండి, వినండి, మాట్లాడండి, అంటూ వినూత్న రీతిలో కళ్లు, చెవులు, నోరు మూసుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు, ఏఐటియుసి నగర కార్యదర్శి ఏ చంద్రశేఖర్ అధ్యక్షతన కార్యక్రమంలో పలు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, నంద్యాల జిల్లా సిఐటియు అధ్యక్షులు యం ఏసురత్నం, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి దివాకర్, ఆర్పీల సంఘం జిల్లా కార్యదర్శి ఉమా యస్ షబానా రుద్రమ్మ సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా,యం గోపాల్,కె సుధాకరప్ప, ఎస్ మహమ్మద్ రఫీ,కె రామకృష్ణ, ఎ ఐ టి సి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యస్ రహిమాన్, సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు కె నాగేష్ లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీలు గత 14 రోజులుగా అనేక రకాల రూపాలలో మహిళలు ఆందోళనను చేస్తున్న జగన్మోహన్ రెడ్డి కనపడడం లేదు వినపడడం లేదు, మాట్లాడడం లేదని తెలిపారు. క్రిస్టమస్ పండుగ రోజు అయిన జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయమై అంగన్వాడీలు కోరుతున్న విధంగా కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ రూ5 లక్షలు ఇవ్వాలని, ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం తదితర న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించి సమ్మె ను విరమింప చేయాలని వారు కోరారు.యస్ డబ్ల్యూ యఫ్ కార్యదర్శి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు శివన్న, కెసిశేఖర్, బి రేణుకమ్మ, బాలదుర్గమ్మ, టీఎస్ విజయ, నాగమణి, లలిత, సునీత భాయి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అనుమతి మూరెడు... ఆక్రమణ భారెడు

- కొండలను తవ్వేస్తున్న అక్రమార్కులు
- వందల సంఖ్యలో బోరు ఘాతాల బ్లాస్టింగ్
- క్వారీలలో స్వేచ్ఛగా కాలం చెల్లిన వాహనాలు
- భయాందోళనలో ప్రజలు
- చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - కల్లూరు: కంకర క్వారీల యాజమాన్యం అనుమతి మూరెడు పొంది ఆక్రమణ బారెడు విస్తరించి కొండలను పెకలించి కోట్లకు పరిగెడుతున్న పట్టించుకునే నాధుడే కరువాయాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండల పరిధిలోని ఉలిందకొండ, యాపర్లపాడు, చెట్ల మల్లాపురం, కొంగనపాడు, కొల్లంపల్లి తాండ, ఓబులాపురం, ఓబులాపురం తండా, ఎర్రకత్వ తదితర గ్రామాల పరిధిలో కంకర క్వారీలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కంకర క్వారీలలో కాంప్రెషన్ ఘాతాలు వేసేందుకు అనుమతులు పొందిన కంకర యజమానులు ఇష్టానుసారంగా బోరుఘాతాలు వేసి రాత్రి పగలు తేడా లేకుండా పేల్చడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆయా గ్రామాల్లోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇళ్లలో నివసించే పరిస్థితిలు దాపరించాయి. కాంప్రెషన్ ఘాతాలు క్వారీలలో పరిమితికి మించి బ్లాస్టింగ్ చేసి వారి వ్యాపారాలు మూడు పూవులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కంకర్ యజమానులు ఎకరా అనుమతి తీసుకుంటే పది ఎకరాలలో విస్తరించి ఎలాంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ కొండల సైతం పెకలించి కంకర ను క్రషర్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్న సంబంధిత అధికారులు మాత్రం మామూలకు అలవాటు పడి పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కొండల పక్కన ఉన్న భూములకు అనుమతులు తీసుకుంటే కలిసొస్తుందని యజమానులు క్వారీల అనుమతులు పొంది వందల ఎకరాల సైతం ప్రభుత్వ భూములలో కంకర తవ్వి తరలిస్తున్నారు. క్వారీలలో పేలుడు పదార్థాలను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ బోర్ ఘాతాలు పేల్చడంతో భారీ పేలుళ్ల భారీ శబ్దంతో పునాదుల సైతం కదిలి మట్టి మిద్దెలు కూలి పోతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. క్వారీలలో పేలుడు సంభవించినప్పుడు ఇల్లు పెద్ద ఎత్తున అదిరి సిమెంటు గోడల సైతం బీటలు వారుతున్నాయని వర్షాలు కురిసినప్పుడు గోడలు ఎప్పుడు కూలి ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించే పరిస్థితులు గ్రామాలలో నెలకొన్నాయని ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారు. వాటిని నియంత్రించాల్సిన అధికారులు చుట్ట పు చూపు లాగా వెళ్ళామా వచ్చామా అన్న చందాగా అధికారులు వ్యవరించడంపై ప్రజలు గుర్రుమంటున్నారు. క్వారీ యజమానులు క్వారీలలో నిబంధనలను తుంగలో తొక్కి కాలం చెల్లిన ట్రాక్టర్లు, జెసిపిలు, టిప్పర్లు, లారీలు, డోజర్లు తదితర వాహనాలను వాడడంతో కార్మికులు నిత్యం ప్రమాదాల గురై ప్రాణాల సైతం కోల్పోతున్నారని కార్మికుల వాపోతున్నారు. కార్మికులకు ఎలాంటి బీమా చెల్లించకుండా కార్మికులతో పాలు చేయించుకోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున నష్టపోతున్నామని వాపోతున్నారు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి యాజమాన్యం కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూముల పక్కనే కొంత అనుమతి పొంది ఇష్టానుసారంగా కొండల సైతం పెకలించి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న పట్టించుకునే పాలకులే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక చొరవ చూపి అనుమతుల మేరకే పనులు జరిగేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

క్రీడలు మనిషి జీవితంలో విలువైనవే

విశాలాంధ్ర -దేవనకొండ రూరల్ : మండలంలోని తెర్నేకల్లు గ్రామంలో ఆదివారం క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని ఏ బీ ఎం చర్చి పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను స్థానిక ఎస్సై భూపాలుడు జె .సి.ఎస్ జిల్లాకోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులతో కొంతసేపు కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఈరన్న, వైసిపి నాయకులు రాఘవేంద్ర, పులి నరేష్, ఏబీఎం చర్చి సంఘ పెద్దలు ఏసన్న, ఫిలిప్పు, పి. ఇ. టి. లు నాగేంద్ర శాంతరాజు ప్రతాప్ డేవిడ్ సంజీవ్ కుమార్ సునీల్ బిట్టు చిన్న చంటి స్థానిక వైసిపి నాయకులు నాగన్న, లింగన్న, ఏసేపు, వెంకటరాముడు, నాగరాజు, రామానాయుడు దొడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

2024లోనూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర - కోడుమూరు: 2024 ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా నిలిచి మళ్లీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకొచేందుకు మనందరం కృషి చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య పిలుపునిచ్చారు.సోమవారం క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని దిగువపాడు గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కేడీసీఎంఎస్ చైర్పర్సన్ శిరోమణితో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ఏబీఎస్ చర్చిలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 లో తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని నిరుపేదలు,మహిళలు మధ్యతరగతి కుటుంబాల ప్రజలందరూ నవరత్నాల పేరుతో అన్ని సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో మనందరం వైకాపాకు మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు.అనంతరం చర్చిలో సంఘ పెద్దలు,గ్రామ ప్రజలు శిరమణి,సిహెచ్ ముత్తయ్య దంపతులను పూలమాలలు, శాలువలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సోమన్న,విజయ్, సంఘ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(భారతీయ కమ్యూనిస్టు పార్టీ) 99వ వార్షికోత్సవ వేడుకలకు నగరంలోని ఆపార్టీ అను బంధ కార్యాలయాలు ఎరుపెక్కాయి. అందుకు అనుగుణంగా పార్టీ అనుబంధ సంఘాల నేతలు వేడుకలకు పార్టీ కార్యాలయ ప్రాంగణం సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆకాశమే హద్దుగా సాగనున్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.
విశాలాంధ్ర-కర్నూలు సిటీ

వ్యాయామ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా కోసిగి మండలంలోని వండగల్లు జెడ్పీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ విధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నయ్య 10వ తరగతి విద్యార్థితో అసభ్యకరంగా సంబంధాలు కొనసాగించాడని ఆరోపణలు రావడంతో సస్పెండ్ చేసినట్లు డీఈఓ పేర్కొన్నారు.

ఘనంగా మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- హొలగుంద : హొలగుంద మండలంలోని హెబ్బటం లో సోమవారం భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి 99వ జన్మదిన వేడుకలను ఘనంగ బిజెపి నాయకులు జరిపారు హొలగుంద మండల అధ్యక్షుడు ఏ.ఈ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు అసెంబ్లీ కన్వీనర్ వెంకటరాముడు కో కన్వీనర్ తెలుగు అంబన్న పాల్గొన్నారు.ఆలూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వెంకట్రాముడుమాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో జన్మించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు ఈయన బ్రహ్మచారి ఇతను మొదటిసారిగా రెండవ లోకసభకు ఎన్నికయ్యారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవకు గాను భారత ప్రభుత్వం మార్చి 12 2015 లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది ఈయన పుట్టినరోజు డిసెంబర్ 25న సుపరిపాలన దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షుడు తలారి గాదిలింగ హొలగుంద వైస్ ప్రెసిడెంట్ జూంటి వీరేష్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామలింగ ప్రధాన కార్యదర్శి మహేష్, ఉల్లిగన్న, వైస్ ప్రెసిడెంట్ కా లప్ప రమేష్ ఆంజనేయ, చిన్న ,ఆ దెబ్బ బెనకప్ప రామాంజనేయులు తదితర బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి నుండి ఆడుదాం ఆంధ్రా పోటీలు



విశాలాంధ్ర- నంద్యాల రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టి న"ఆడుదాం బిఆంధ్రా"క్రీడా పోటీలు నేటి నుండి వచ్చే ఏడాది జనవరి 6 తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుగుణశ్రీ , మండల విద్యాధికారి బ్రహ్మనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వంఆదేశాల మేరకు నంద్యాల మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో క్రికెట్, వాలీబాల్, బాల్ బ్యాట్మిన్ డబుల్స్, కబడ్డీ, వాలీబాల్ మరియు టెన్నిస్, చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలవారు 15 సంవత్సరాలు పైబడిన పురుషులు కానీ మహిళలు కానీ ఎవరైనా పాల్గొనవచ్చు నన్నారు.పోటీలు గ్రామస్థాయిలో గెలు పొందినవారు నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో పోటీలలో పాల్గొంటారు.గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి,ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులు ఉంటాయన్నారు.ఆటల్లో పాల్గొన్న జట్లకు పురుషులకు,మహిళలకు వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీలు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అలాగే గ్రామ పెద్దలు పర్యవేక్షిస్తారని వారు తెలిపారు.

ఆత్మకూరు టౌన్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆత్మకూరుపట్టణ మున్సిపల్ కమిష నర్ పెనుగొండ శ్రీనివాసులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు అందరూ పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మార్కెట్ యార్డ్ వెజిటబుల్ మార్కెట్ యార్డ్ ప్రాంగణం పరిశుభ్రత

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : వరల్డ్‌క్లీన్ అప్ కాంపైన్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం కర్నూలు నగరంలోని మార్కెట్‌యార్డ్ వెజిటబుల్ ప్రాంగణాన్ని వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ సభ్యులు, ప్రతినిధులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బి.వై. రామయ్య, కర్నూలు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ యస్. ప్రభాకర్,సెక్రటరీ కె. గోవింద్,కర్నూలు స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాష పాల్గొన్నారు. వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ పరలోక తల్లి ప్రేమతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వారు ప్రశంసించారు. ప్రతి రోజు అనేకమంది రైతులు, ప్రజలు వచ్చే మార్కెట్ ప్రాంతాన్ని ఎంచుకొని శుభ్రపరిచినందుకు దేవుని సంఘమునకు అభినందనలు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగవుతుందని ఇంకా అలాగే ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు.

సమస్యలతో ప్రజలు మొరపెట్టుకున్నా.. పెడచెవున పెట్టిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : మండలంలోని సంతక్కులురు గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలు సమస్యలను గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో విఫలం చెందారని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ సోమవారం బాబు శూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తాగడానికి నీళ్లు లేక పక్కన ఉన్న క్యాంపు నుండి తాగునీరు తెచ్చుకొని దాహం తీర్చుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో నెలకొందన్నారు. రోడ్ల విషయానికొస్తే వర్షం పడితే గుంతలు సమయంతో నిల్వ ఉన్న వర్షపు నీటితో విష జ్వరాల బారిన పడి ప్రజల అనారోగ్యాల పాలవుతున్నారని, కాలనీలో అనేక సమస్యలు నెలకొన్న పట్టిన వ్యవహరించడం వైసిపి ప్రభుత్వానికి అసాధ్యమైంది అన్నారు.ప్రజల సొమ్ముతో ఏసి గదిలో ఉంటూ,లగ్జరీ కార్లలో తిరుగుతూ జల్సా జీవితానికి అలవాటు పడిన వైసిపి పాలకుల అనితీరు మార్చుకోవాలని సూచించారు. ఇప్పటికైనా వైసీపీ పాలకులు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించే దిశలో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని, టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను ప్రజలకు సానుకూలంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, రాఘవరెడ్డి,సిద్ధ,మరన్న,భరత్ కుమార్,బాబురావు,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ కె మహబూబ్ బాషా అధ్యక్షతన కామర్స్ డిపార్ట్మెంట్ అధిపతి బలరాముడు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ కే మెహబూబ్ భాష, మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించే లక్ష్యంతో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటారని, భారతదేశంలో, వినియోగదారుల యొక్క సమగ్రతను ఉంచడానికి దుర్వినియోగాల నుండి వారిని రక్షించడానికి, వినియోగదారుల రక్షణ చట్టం క్రింద ప్రతి పౌరునికి హక్కుల సమితిని ప్రదానం చేస్తారని తెలిపారు. అనంతరం కామర్స్ డిపార్ట్మెంట్ అధిపతి బలరాముడు మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం లేదా భారతీయ గ్రాహక్ దివస్ ప్రతిఏటా డిసెంబర్ 24 న వినియోగదారుల హక్కులు, వినియోగదారు యొక్క శక్తి గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో జరుపుకుంటారని, వినియోగ దారుల రక్షణ చట్టం ,వినియోగదారుల ఫిర్యాదులకు సులభమైన, వేగవంతమైన పరిహారం కోసం నిబంధనలను అందిస్తుందన్నారు. ఇదివస్తువుల సేవలలో అసమర్థత, లోపాలకు వ్యతిరేకంగా వారి స్వరాన్ని పెంచడానికి వినియోగదారులను కాపాడుతుందని, ప్రోత్సహిస్తుందని తెలిపారు. కామర్స్ అధ్యాపకులు బి రాజశేఖర్ మాట్లాడుతూ 1986లో, వినియోగదారుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయని,ఈబిల్లు డిసెంబర్ 24, 1986న రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది.సోమవారం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి, డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవంగా గుర్తించబడిందన్నారు. ఈచట్టం భారతీయ పౌరులందరికీ ఉన్న ఆరు వినియోగదారుల హక్కులను వివరిస్తుందని, ప్రతి వినియోగదారుడు నెరవేర్చాల్సిన ఐదు బాధ్యతలను కూడా ఇది పేర్కొందని తెలిపారు. కామర్స్ అధ్యాపకులు తిప్పేస్వామి, వెంకటరాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశానికి సుపరిపాలన అందించిన ఘనత వాజపేయిదే

విశాలాంధ్ర - నంద్యాల : దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నో రాజకీయ పార్టీలు వచ్చి ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా, దేశానికి సుపరిపాలన అందించిన ఘనంత దివంగత ప్రధాని వాజపేయికి మాత్రమే దక్కుతుందని నంద్యాల నియోజకవర్గ బిజెపి ఇంచార్జి అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల బెజెపి కార్యాలయంలో దివంగత ప్రధాని వాజపేయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ ఇంటి ఆదినారాయణ, బిజెపి నేతలు మేడా మురళి, తూము శివారెడ్డి,నిమ్మకాయల సుధాకర్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు స్వాతి, శ్రీలక్ష్మి,గంగాధర్, బిజెపి మైనారిటీ నేత ముక్తార్ బాష, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు మాట్లాడుతూ దేశానికి సుపరిపాలన అంటే అర్థం ఏమిటో వాజపేయి మాటల్లో కాకుండా చేతల్లో చూపించారని చెప్పారు. మారుమూల ప్రాంతాలను జాతీయ రహదారులను కలుపుతూ స్వర్ణ భుజి పేరుతో రోడ్లను ఏర్పాటు చేసి దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.1998 మే 11, 13 తేదిల్లో ప్రపంచ దేశాలు ముఖ్యంగా అగ్రరాజ్యం అమెరికా ఆశ్చర్యపోయే విధంగా అణు పరిక్షలు నిర్వహించి, భారతదేశం రక్షణపరంగా, సాంకేతికంగా ఎంతటి అభివృద్ధి సాధించిందో, భారత్ సత్తా ఏమిటో? ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని అభిరుచి మధు గుర్తు చేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలోను బిజెపిని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

వైభవంగా...హరినామ సంకీర్తనఉత్సవం

విశాలాంధ్ర - కోడుమూరు : భగవద్గీత జయంతి సందర్భంగా హరి నామ సంకీర్తన ఉత్సవాలను అమడగుంట్ల పెద్ద సోమన్న అండ్ గిడ్డమ్మ, ఎల్లమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్ పర్సన్ సీతా మహాలక్ష్మి, ఏడీప మద్దిలేటి దంపతుల ఆధ్వర్యం లో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.సోమవారం పట్టణంలోని స్థానిక శ్రీరాములవారి దేవాలయంలో కర్నూలు ఇస్కాన్ పూజ్యశ్రీ వైష్ణవ కృపాదాస్ హేమహరి ప్రభు, తిరుపతి ఇస్కాన్ రఘునందన్ సేవక్ దాస్ ప్రభు,రాజా ప్రభుల నేతృత్వంలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో హారేకృష్ణ..హరే కృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే,హరే రామ హరే రామ.. రామరామ హరే హరే అంటూ హరినామ జపం చేస్తూ శ్రీమద్భాగవతం ప్రవచనాలు, భగవద్గీత లీలామృతం, హరినామ సంకీర్తన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా తిరుపతి ఇస్కాన్ రాజా ప్రభు బృందం వారిచే నగర సంకీర్తన చేస్తూ.. శ్రీకృష్ణభగవానుడితో సమానమైన శ్రీమద్ భాగవతం 18పుటల పుస్తకాలను పల్లకిలో ఉంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకీసేవ చేస్తూ స్థానిక శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి రాములవారి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. రాములవారి ఆలయం లోని వేదికపై ముందుగా ట్రస్ట్ చైర్ పర్సన్ సీతామహాలక్ష్మి,చిన్న చెన్నమ్మలు ముక్తకంతంతో అన్నమాచార్య కీర్తనలు ఆలపించి భక్తులను, ప్రజలను అలరించారు. భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో